ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి

ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 199 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 26 అక్టోబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



రాహుల్ గాంధీకి తెలంగాణ

ఏటీఎంగా మారింది

దేశమంతా తిరిగే రాహుల్‌కు.. తెలంగాణ జాడ దొర్కుతలే

ఇక్కడి ప్రజలకిచ్చిన హామీలపై సమాధానం చెప్పే బాధ్యత ఆయనదే

బీజేపీ ప్రజలను విభజిస్తే.. కాంగ్రెస్ వారిని దోచుకుంటుంది

రేవంత్ రాహుల్‌కు ఏటీఎం కార్డులా పని చేస్తుండు

తెలంగాణ భవన్‌లో రేవంత్, రాహుల్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అని మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి తెలంగాణ జాడ దొర్కుతలేదని.. ఆయనకు తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రజలకిచ్చిన హామీలపై సమాధానం చెప్పే బాధ్యత ఆయనపై ఉందని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి ఏటీఎం కార్డులా పని చేస్తున్నారని విమర్శించారు. మైనారిటీ సంక్షేమానికి రూ.4,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఖైరతాబాద్ నియోజకవర్గ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ చేరికతో బీఆర్ఎస్‌కు మరింత బలం వచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి తెలంగాణ ఏటీఎంగా మారింది. 420 హామీలిచ్చి ప్రజలకు ముఖం చాటేశారు. వెయ్యి రోజులైనా హామీల అమలు ఏది? రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయిండు. తమకు ముట్టే సొమ్ముల కోసమే రాహుల్ గాంధీ మౌనంగా ఉన్నడు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనే దమ్ము బీజేపీకి లేదు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస స్కామ్‌లు.. ప్రశ్నిస్తే తిట్లు, అక్రమ ..మిగతా 2లో

దీపావళికి ముందు 'వోకల్ ఫర్ లోకల్'ను

బలోపేతం చేయండి

మన్ కీ బాత్‌లో పౌరులకు ప్రధాని మోదీ పిలుపు



న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

ప్రజలు షాపింగ్ చేసేటప్పుడు స్వదేశీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మోదీ సంతోషం వ్యక్తంచేశారు. మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు స్థానిక, స్వదేశీ ఉత్పత్తులకే అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్నారని తెలిపారు.

దేశమంతా దీపావళి వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో, స్థానిక కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులను కోరారు. ప్రజలు షాపింగ్ చేసేటప్పుడు స్వదేశీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా 'వోకల్ ఫర్ లోకల్' అనే స్ఫూర్తి బలంగా నాటుకుపోయిందని అన్నారు. మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు స్థానిక, స్వదేశీ ఉత్పత్తులకే అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్నారని తెలిపారు. ఈ స్ఫూర్తి వల్లే మన దేశీయ ఉత్పత్తులు నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లకు చేరుకుంటున్నాయని చెప్పారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా స్థానిక తయారీదారులు, కళాకారులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ప్రతినెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' 139 ఎపిసోడ్‌లో దేశప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

పంజాబ్‌లో 'ఖేతీ విరాసత్ మిషన్'తో సహజ పత్తి సాగు

పంజాబ్‌లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల పునరుద్ధరణ గురించి కూడా మోదీ మాట్లాడారు. 'ఖేతీ విరాసత్ మిషన్' అనే సంస్థ సేంద్రియ వ్యవసాయానికి కొత్త జీవం పోయడం ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. మాల్వా ప్రాంతంలో సహజ పత్తి సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి 'నవ్-త్రింజన్' అని పేరు పెట్టారని అన్నారు. "ఈ కార్యక్రమం కింద, రసాయనాలు వాడకుండా సేంద్రియ పత్తిని పండిస్తారు. ఇక్కడ సహజ రంగులతో కూడిన పత్తిని కూడా పండిస్తారు. కాబట్టి దానితో తయారు చేసిన నూలు, వస్త్రాలకు రంగు వేయడానికి ప్రత్యేక రసాయనాలు అవసరం లేదు" అని మోదీ అన్నారు.

స్థానిక యంత్రాంగం, గ్రామస్థులు కలిసి

అలాగే, ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ జిల్లాలో హేవల్ నదికి కొత్త జీవం పోయడానికి ప్రజలు ఏకతాటిపైకి రావడం గురించి మోదీ ప్రస్తావించారు. కొన్ని సంవత్సరాల క్రితం, హేవల్ నదిలో నీరు తగ్గిపోవడం ప్రారంభమైందని, దాని చుట్టూ ఉన్న సహజ నీటి వనరులు కూడా ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితుల్లో, హేవల్ నదిని కాపాడటానికి స్థానిక యంత్రాంగం, గ్రామస్థులు కలిసి ఒక ప్రచారాన్ని ప్రారంభించారని మోదీ చెప్పారు. "ఈ ప్రయత్నంలో భాగంగా, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ..మిగతా 2లో

టీజీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్.. రూ.600కే

హైదరాబాద్‌లో వారమంతా బస్సు ప్రయాణం!

హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్ నగరంలో బస్సుల్లో ప్రయాణించే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఒక శుభవార్త అందించింది. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా అన్‌లిమిటెడ్ బస్ పాస్‌ను ప్రవేశపెట్టింది. కేవలం రూ.600 చెల్లించి ఈ పాస్‌ను పొందడం ద్వారా ఏడు రోజుల పాటు నగరంలో అపరిమితంగా ప్రయాణించవచ్చు.ఈ కొత్త పాస్ కొనుగోలు చేసిన తేదీ నుంచి వరుసగా ఏడు రోజుల పాటు చెల్లుబాటులో ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్



కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఏసీ బస్సుల్లోనూ ఈ పాస్‌తో ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. అయితే, శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని అధికారులు తెలిపారు.ప్రయాణికులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఈ కొత్త పాస్‌లు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు.



ఓటు మీది.. పోరాటం మీదే

రామ్ లీలాలో భారీ ర్యాలీకి సిద్ధం

అధికార పార్టీ నేతలే ఎక్కువ పబ్లిసిటీ చేస్తున్నారు

ఓటు చోరీని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం

లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా బీజేపీ, దాని మిత్రపక్షాలపై తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. విపక్షాల కంటే ఎక్కువగా తమ నిరసన ర్యాలీకి అధికార పార్టీ నాయకులే పబ్లిసిటీ కల్పిస్తున్నారని, ఇంతటి ఉత్సాహంతో ప్రోత్సహిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడు రోజులు కూడా బీజేపీ ఇదే అంకితభావాన్ని కొనసాగించాలని చురకలంటించారు. దేశంలో ఓటర్ల జాబితాల నుంచి కోట్లాది మంది పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నలు అడిగిన వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దేశ ప్రజల ఓట్లను దొంగిలిస్తున్న పరిణామాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, వ్యాపారులు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. "ఓటు మీది, పోరాటం కూడా మీదే" అని పిలుపునిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అందరూ ఢిల్లీకి తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు, ఎంపీలు అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు ఢిల్లీలోనే అందుబాటులో ఉండనున్నారు. దాదాపు 10 లక్షల మంది కార్యకర్తలు, మద్దతుదారులతో రామ్‌లీలా మైదానంలో ఈ నిరసన కార్యక్రమం జరగనుందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఈ భారీ ప్రదర్శన దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు కేంద్ర హోంశాఖ చర్యలు చేపట్టింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్వయంగా ఢిల్లీ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.



టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి

నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి

సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసిన నేరగాళ్లు

రాన్‌సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో

పరిశ్రమల శాఖ ఫిర్యాదుతో ఐటీ చట్టం కింద దర్యాప్తు ప్రారంభం

సోమవారానికి సేవలు పునరుద్ధరించేందుకు అధికారుల ప్రయత్నాలు

హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ ..మిగతా 2లో

సరుకు రవాణాలో

మన పోర్టులు టాప్

నాన్ మేజర్ పోర్టుల్లో ఏపీది రెండో స్థానం

తొలి స్థానంలో గుజరాత్.. సరకు రవాణాలో 10.35% పెరుగుదల



న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

రాష్ట్రంలోని పోర్టుల ద్వారా 2025-26లో సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా జరిగింది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12 శాతం ఎక్కువ. దేశంలో నాన్- మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో గుజరాత్ మొదటి స్థానంలో నిలవగా, ఏపీ రెండో స్థానంలో ఉంది. ఈ వివరాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ ..మిగతా 2లో

గార్రెల కాపరి ఐపీఎస్ అయ్యాడు

రోజువారీ కూలీ పనులతో జీవనోపాధి

కుటుంబ బాధ్యతలతోనే చదువు కొనసాగింపు

చివరకు యూపీఎస్సీ పరీక్షల్లో విజయం

తాజాగా ఐపీఎస్‌కు ఎంపిక

మహారాష్ట్రలోని బిర్ దేవ్ సిద్ధప్ప విజయగాథ


2



రెడ్డి సేవా సమితి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి







జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం):

రెడ్డి సేవా సమితి గద్వాల జిల్లా అధ్యక్షుడిగా ధరూర్ మండలం పార్వర్ల గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్ రెడ్డి లను ఆదివారం గద్వాలలో జరిగిన రెడ్డి సేవామితి సమావేశంలో ఏక గ్రీవంగా ఎనుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని రెడ్డి సంఘం నాయకులు వారిని ఘనంగా సత్కరించారు. రెడ్డి సామాజిక వర్గంలో వెనుకబడిన వారిని ఆదుకునేందుకు పోరాడుతామని వారు తెలిపారు.

సరుకు రవాణాలో మన పోర్టులు టాప్

మొదటి పేజీ తరువాయి...

అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్' తాజాగా వెల్లడించింది. విశాఖపట్నంలోని మేజర్ పోర్టు, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కృష్ణపట్నం, కాకినాడ యాంకరేజ్, రవ్వ నాన్-మేజర్ పోర్టుల ద్వారా సరకు రవాణా సామర్థ్యం ఏటా సుమారు 327.5 ఎంఎంటీలుగా ఉంది. ఇందులో 64.12 శాతం మాత్రమే రవాణా చేయడం సాధ్యమైంది. దీన్ని మరింత పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టులను పూర్తి చేయడం ద్వారా దేశంలోని నాన్-మేజర్ ఓడరేవుల కార్గో సామర్థ్యంలో 20 శాతం వాటా సాధించాలని భావిస్తోంది. విశాఖపట్నం పోర్టు నుంచి 2025-26లో 91.17 ఎంఎంటీల సరకు రవాణా జరగ్గా, గత ఆర్థిక సంవత్సరంలో అది 82.62 ఎంఎంటీలుగా ఉంది. ఈ ప్రకారం సరకు రవాణాలో 10.35 శాతం పెరుగుదల నమోదైంది. ఇదే వ్యవధిలో రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల ద్వారా 118.83 ఎంఎంటీల సరకు రవాణా జరిగింది. 2024-25లో ఇది 104.32 ఎంఎంటీలుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే కార్గో రవాణా 14.51 ఎంఎంటీలు పెరిగింది. నౌకల టర్న్ ఎరౌండ్ సమయం తగ్గించడం, పోర్టులో సౌకర్యాలు మెరుగు పరచడం కార్గో రవాణా పెరగడానికి కారణమని అధికారులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న నాలుగు కొత్త పోర్టులను అందుబాటులోకి తేవడం ద్వారా 2026-27లో కార్గో రవాణా సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా ఏపీ మారిటైం పాలసీని రూపొందించింది. రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల మొత్తం సరకు రవాణా సామర్థ్యాన్ని ఏడాదికి 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్నదే పాలసీ లక్ష్యం. నాలుగు కొత్త పోర్టుల మొదటి దశ నిర్మాణం పూర్తయితే ఏటా 109 ఎంఎంటీల సరకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది.

రాహుల్ గాంధీకి తెలంగాణ

ఏటీఎంగా మారింది

మొదటి పేజీ తరువాయి...

బెదిరిస్తున్నారు. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, కుంభకోణాలపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారు.

టీ స్టాల్ దగ్గర కూసుండిచ్చిన హామీలు ఏమైనయ్?

ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీని ఎంతవరకు నెరవేర్చిందో చెప్పాలి. వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రావడం లేదు.

మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, అందులో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఆసరా పెన్షన్‌ను రూ.2,000 నుంచి రూ.4,000కు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని ఎందుకు నెరవేర్చడం లేదు? రైతులకు ఎకరానికి రూ.10,000కు బదులుగా రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ హామీని కూడా అమలు చేయలేకపోతోంది. ప్రజలు తమ సమస్యలను ప్రస్తావిస్తే సమాధానం చెప్పాల్సిన రేవంత్ రెడ్డి, విమర్శలకు తిట్లతో బదులిస్తున్నాడు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల హక్కు కూడా.

రూ.1,000 కోట్ల డీల్‌పై వివరాలు వెల్లడించాల్సిందే

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఒక్కొక్కటిగా వివాదాలు, అవినీతి ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యులకు సంబంధించిన భూముల వ్యవహారాలు, వ్యాపార ఒప్పందాలపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సుమారు రూ.200 కోట్ల విలువ ఉంటుందని చెబుతున్న ఐదు ఎకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే తన తమ్ముడికి బహుమతిగా ఇచ్చేసిండు. అమెరికాలో నివసిస్తున్న మరో తమ్ముడికి సంబంధించినదిగా పేర్కొంటున్న రూ.1,000 కోట్ల డీల్‌పై సమగ్ర వివరాలు వెల్లడించాలి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు హైదరాబాద్‌లో కరెంటు కోతలు, నీటి కొరత ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టేవి. ప్రతి ఇంట్లో ఇన్వర్టర్లు, ప్రతి అపార్ట్‌మెంట్‌లో జనరేటర్లు తప్పనిసరిగా ఉండే పరిస్థితులు ఉండేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్, తాగునీరు సహా మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసింది. మతం పేరుతో రాజకీయాలు చేయకుండా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పదేళ్లపాటు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగించాం. హైదరాబాద్ నగరం గంగా-యమునా తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచేలా మత సామరస్యాన్ని కాపాడటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది.

హైదరాబాద్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరును గుర్తించి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారు. జిల్లాల్లోని అమాయక రైతులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులను ప్రయోగించడం, అరెస్టులతో భయపెట్టడం వంటి రాజకీయ ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కావు. బీజేపీ పాలనలోనూ ఇలాంటి ధోరణులే కొనసాగుతున్నాయి.

దేశంలో మతతత్వ రాజకీయాలను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే సరిపోదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఎదుర్కొనే రాజకీయ సత్తా కాంగ్రెస్‌కు లేదు. ప్రజల సమస్యలపై పోరాడుతూ, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే శక్తిగా బీఆర్ఎస్ నిలుస్తుంది. రాబోయే ఏడాదిన్నర కాలంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

గొర్రెల కాపరి ఐపీఎస్ అయ్యాడు

రోజువారీ కూలీ పనులతో జీవనోపాధి

కుటుంబ బాధ్యతలతోనే చదువు కొనసాగింపు

చివరకు యూపీఎస్సీ పరీక్షల్లో విజయం

తాజాగా ఐపీఎస్ కు ఎంపిక

మహారాష్ట్రలోని బిర్ దేవ్ సిద్ధప్ప విజయగాథ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

బిర్‌దేవ్ సిద్ధప్ప డోనే బాల్యం పాఠశాల తరగతి గదుల్లోనో, కోచింగ్ కేంద్రాల్లోనో గడవలేదు. మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతంలో పొలాలు, పచ్చిక బయళ్ల మధ్య గడిచింది. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు స్వీకరించిన ఆయన గొర్రెలను కాస్తూ రోజువారీ పనుల్లో కుటుంబానికి సహాయం చేసేవారు. ఒకవైపు ఇంటి బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు చదువుపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం కొనసాగించిన బిర్‌దేవ్.. ఇంటి పనులు, చదువు మధ్య సమయాన్ని జాగ్రత్తగా సర్దుబాటు చేసుకునేవారు. పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా క్రమశిక్షణతో ముందుకు సాగారు. కాలేజీ విద్యలోనూ అదే పట్టుదలను కొనసాగించారు. కష్టపడి చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనే నమ్మకం ఆయనలో క్రమంగా బలపడింది.

సివిల్ సర్వీసెస్‌లో చేరాలనే ఆలోచన బిర్‌దేవ్‌లో క్రమంగా రూపుదిద్దుకుంది. సమాజాన్ని దగ్గరగా గమనించడం, ప్రజలకు సేవ చేయాలనే భావన ఆయన లక్ష్యానికి బలాన్నిచ్చాయి. దీంతో దేశంలోనే అత్యంత కఠినమైన పోటీ పరీక్షల్లో ఒకటైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమయ్యారు. ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. ఆయన పలుమార్లు పరీక్షకు హాజరయ్యారు. ప్రతి ప్రయత్నం నుంచి పాఠాలు నేర్చుకుంటూ, తన చదువు విధానాన్ని మెరుగుపరుచుకున్నారు. ఎక్కడ తప్పులు జరిగాయో గుర్తించి వాటిని సరిదిద్దుకునేవారు. నిరంతర సాధన, క్రమశిక్షణతోపాటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఆయనకు అండగా నిలిచింది. చివరకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించి భారత పోలీసు సేవ (ఐపీఎస్)కు ఎంపికయ్యారు. గొర్రెలను కాస్తూ గ్రామీణ వాతావరణంలో పెరిగిన యువకుడు.. దేశానికి సేవ చేసే కీలక బాధ్యతలు చేపట్టే స్థాయికి చేరుకోవడం విశేషం. ఆయన విజయం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, ఆయన ప్రయాణాన్ని గమనించిన గ్రామీణ సమాజానికి కూడా గర్వకారణంగా నిలిచింది.

ఐపీఎస్‌కు ఎంపికైన తర్వాత శిక్షణలో భాగంగా కొత్త వాతావరణంలో అడుగుపెట్టారు. అప్పటివరకు పరిచయమైన గ్రామీణ జీవనశైలికి భిన్నంగా క్రమబద్ధమైన శిక్షణ, కొత్త అనుభవాలు ఆయన జీవితంలో భాగమయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి తొలిసారిగా విమాన ప్రయాణం చేయడం కూడా వారి జీవితంలో మరిచిపోలేని ఘట్టంగా నిలిచింది. గ్రామంలోని పచ్చిక బయళ్ల నుంచి దేశంలోని ప్రముఖ సంస్థల వరకు సాగిన ప్రయాణం వారి కుటుంబానికి కొత్త అనుభూతిని అందించింది. బిర్‌దేవ్ సిద్ధప్ప డోనే ప్రయాణం ఒక విషయాన్ని స్పష్టం చేస్తుంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం అన్నదానికంటే.. మన లక్ష్యం కోసం ఎంత పట్టుదలతో కృషి చేస్తున్నామన్నదే ముఖ్యమని నిరూపిస్తుంది. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే చదువుపై దృష్టి పెట్టడం, వైఫల్యాలను ఎదుర్కొంటూ మళ్లీ ప్రయత్నించడం, లక్ష్యాన్ని చేరుకునే వరకు క్రమశిక్షణతో ముందుకు సాగడం ఆయన విజయ ప్రయాణంలో కీలక అంశాలు. గొర్రెల కాపరిగా ప్రారంభమైన జీవితం నుంచి ఐపీఎస్ అధికారి స్థాయికి చేరుకోవడం వెనుక ఎన్నో ఏళ్ల శ్రమ, నేర్చుకోవాలనే తపన, కుటుంబ ప్రోత్సాహం ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆయన ప్రయాణం ఒక సందేశాన్ని ఇస్తుంది. పరిస్థితులు ఎలా ఉన్నా, సరైన లక్ష్యం, నిరంతర కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని బిర్‌దేవ్ కథ స్ఫూర్తినిస్తుంది.

దీపావళికి ముందు

'వోకల్ ఫర్ లోకల్'ను బలోపేతం చేయండి

మొదటి పేజీ తరువాయి...

చర్యలు చేపట్టారు. నీరు నేలలోకి ఇంకేలా మార్గాలను ఏర్పాటు చేశారు. అలాగే పెద్ద సంఖ్యలో మొక్కలను నాటారు. ఈ చొరవ వల్ల నేడు 'హేవల్' నదికి కొత్త జీవం లభించడమే కాకుండా, దజన్ల కొద్దీ సహజ నీటి వనరులు కూడా ఏర్పడ్డాయి" అని మోదీ పేర్కొన్నారు.

"మన్ కీ బాత్' ఒక తీర్థయాత్ర కంటే తక్కువ కాదు'

12 ఏళ్ల క్రితం విజయదశమి సందర్భంగా ప్రారంభించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచి తమ ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోందని చెప్పారు. సామాన్య పౌరుడి కృషి, ధైర్యం, నిబద్ధత, అంకితభావం, సేవా స్ఫూర్తిని వేడుకగా జరుపుకోవడానికి 'మన్ కీ బాత్' తనకు ఒక అద్భుతమైన అవకాశంగా నిలిచిందని మోదీ అన్నారు. "మన దేశంలో శతాబ్దాలుగా తీర్థయాత్రలకు ప్రత్యేక సంప్రదాయం ఉంది. నాకు 'మన్ కీ బాత్' ఒక తీర్థయాత్ర కంటే తక్కువ కాదు. దేశ ప్రజల కృషిని దగ్గరగా అర్థం చేసుకోవడానికి, వారి సేవలను గుర్తించడానికి ఇదొక మంచి ప్రయాణం" అని ఆయన అన్నారు.

'ఈ-సంజీవని' టెలి-మెడిసిన్ కార్యక్రమం

'ఈ-సంజీవని' టెలి-మెడిసిన్ కార్యక్రమం సాధించిన అద్భుతమైన మైలురాయిని మోదీ కొనియాడారు. సాంకేతికత మానవ జీవితాలను ఎలా మెరుగుపరుస్తుందో, దైనందిన జీవితంలో పనులను ఎలా సులభతరం చేస్తుందో చెప్పడానికి ఈ కార్యక్రమమే ఒక నిదర్శనమని అన్నారు. ఈ-సంజీవని కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 50 కోట్ల టెలి-కన్సల్టేషన్లు (ఆన్‌లైన్ వైద్య సంప్రదింపులు) విజయవంతంగా జరగడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. డిజిటల్ హెల్త్ రంగంలో భారత్ సాధించిన పురోగతికి ఈ సంఖ్య ఒక నిదర్శనంగా నిలిచిందని చెప్పారు.





మల్దకల్‌లో మాంసం దుకాణాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు..

రహదారుల పక్కన 'మందు సిట్టింగ్‌ల'పై ఉక్కుపాదం!

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం):

మల్దకల్ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పక్కనే మాంసం దుకాణాల్లో నిర్వహిస్తున్న 'మందు సిట్టింగ్‌ల'పై పోలీసులు ఆదివారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మల్దకల్ ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న చికెన్, మటన్ దుకాణాలతో పాటు వాటి అనుబంధ గదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ కస్టమర్లు తమ ప్రాంగణంలో మద్యం సేవించేందుకు ఎలాంటి స్థలం కేటాయించకూడదని స్పష్టం చేశారు. ప్రధాన రహదారుల పక్కన ఇలా బహిరంగంగా మద్యం సేవించడం వల్ల అటుగా వెళ్లే ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పోలీసులు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, దుకాణాల ప్రాంగణాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్వసభ్యుల్ని సన్మానించిన -డా. కొండా దేవయ్య

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఇటీవల గెలుపొంది, నియామకమైన సామాజిక వేత్త , ప్రముఖ ఇంజనీరు కోల అన్నారెడ్డి సాయినేని నరేంధర్ దక్షిణ కాశి వేములవాడ రాజా రాజేశ్వరి మున్నూరు కాపు సత్రం వ్యవస్థాపకులు, పటేల్స్ సంఘం అధ్యక్షులు , రాష్ట్ర బి. సి. సంఘం కన్వీనర్ డా. కొండా దేవయ్య ఆధ్వర్యం లో శాలువా తో సత్కరించి రాజా రాజేశ్వరి స్వామి వారి ప్రతిమ ను జ్ఞాపిక గా అందజేసి ఘనంగా సన్మానించనైనది. ఈ సందర్భం గా కోల అన్నారెడ్డి వేములవాడ లో గల నిత్యాన్నదాన మున్నూరు కాపు సత్రం ఉపాధ్యక్షులు గా కూడా సేవలు అందిస్తున్నట్లు , మరెన్నో సామజిక కార్యక్రమాలతో ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ , కర్నే రాజమౌళి పాలొన్నారు. సత్రం ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుక రమేష్ శు భాకాంక్షలు తెలియజేసారు





టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి

మొదటి పేజీ తరువాయి...

సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.

అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పనిచేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4సీ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది. పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు.

సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

స్వయం వృద్ధితో పద్మశాలీయులు దేశ ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి ఎ.రంగనాథ్ పిలుపు

నేషనల్ పోలీస్ అకాడమీలో రంగనాథ్ ను కలసి ఘనంగా సన్మానించిన ఏర్వసత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ, కోట శ్యామ్ కుమార్, శిరందాసు నరేందర్, కోట పవన్ తదితరులు



రాజేంద్రనగర్, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

మారుతున్న కాలానుగుణంగా పద్మశాలీయులు ఎంచుకున్న రంగాలలో స్వయం వృద్ధి సాధించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగాలని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి ఎ.రంగనాథ్ పిలుపునిచ్చారు. కుల వృత్తి, ఉద్యోగ ధర్మాలను పాటిస్తూ దేశ ఆర్థిక పురోగతిలో పద్మశాలీయులు తమవంతు పాత్ర వహించాలని ఆయన కోరారు. ఇటీవల అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శిగా నియమింతులైన ఎ.రంగనాథ్ అధికారిక పర్యటనలో భాగంగా ఆదివారం శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసులు అకాడిమీ వచ్చారు. ఈ సమాచారం అందుకున్న తెలంగాణ పద్మ:శాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యుడు ఏర్వ సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా ఆ సంఘం మీడియా సెల్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ స్థానిక పద్మశాలి సంఘాల నాయకులతో కలసి ఎ.రంగనాథ్ ను మర్యాదపూర్వకరంగా కలిసి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.రంగనాథ్ మాట్లాడుతూ... దేశానికి వెన్నెముక రైతు అయితే ఆ తర్వాతి స్థానం చేనేత పద్మశాలీలయులదని గుర్తు చేశారు. ప్రపంచీకరణ, వస్త్ర తయారీయాంత్రీకరణతో చేనేత వృతి కి గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆదరణ తగ్గి, వృత్తి పరంగా చితికిపోతూ వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యావంతులైన పద్మశాలీయులు వృత్తిపరంగా రాణించేందుకు అనుకూల మార్గాలను, నూతన ఉత్పత్తి ఒరవడులను మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ దేశాల నుంచి దిగమతి అవుతున్నవస్త్రాల స్థానంలో దేశీయ ఉత్పత్తులను తయారు చేసి నిలదొక్కుకునే విధానాల పై నైపుణ్యత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘాల నాయకులు కోట శ్యామ్ కుమార్, శిరందాసు నరేందర్, కోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం నగరంలోని నారాయణగూడ రాజ్ మొహల్ల పద్మశాలి సంఘం భవనంలో అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రంగనాథ్ పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖలో ఉన్నతస్థానంలో కొనసాగుతూనే తన సొంత సామాజిక వర్గానికి సేవలందించడానికి రంగనాథ్ చేస్తున్న కృషిని జాతీయ, వివిధ రాష్ట్రాల పద్మశాలి సంఘాల నాయకులు అభినందించారు.



బైబిల్ సందేశాలను వివరిస్తున్న పాస్టర్ లాజరస్

దేవుని పరిచర్య విషయంలో ఆసక్తి కలిగి ఉండాలి: పాస్టర్ లాజరస్

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం)

దేవుణ్ణి ఆరాధించే విషయంలో, మందిరానికి వచ్చే విషయంలో ఆసక్తి కలిగిఈ ఉండాలని అమలాపురం తాటిపాక కు చెందిన పాస్టర్ లాజరస్ అన్నారు. రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టర్ సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ఆధ్వర్యంలో ఆదివారం చర్చి లో జరిగిన ఆరాధన లో ఆయన పాల్గొని బైబిల్ సందేశాలను అందచేశారు. సమూయేలు దేవునికి పరిచర్య చేసే విషయంలో ఆసక్తి కలిగి ఉన్నాడని, దావీదు మహారాజు గా ఉండి కూడా దేవుని మందిరం అన్నా; ఆయన సేవ అన్న ముందుండే వాడని గుర్తు చేశారు. బైబిల్ లో అనేక మంది భక్తులు దేవుణ్ణి ఎంతగానో ప్రేమించారని గుర్తు చేశారు. దేవునికి ఇచ్చేవారని ఆయన అత్యధికముగా దేవిస్తాడన్నారు. నేను దేవునికి ఇచ్చి ఎంతగానో దీవించబడ్డానని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు దేవుని మందిరానికి సమయానికి రావాలని, ఆయనకు ఇచ్చే వారిగా ఉండాలని సూచించారు. అంతకు ముందు బ్రదర్ శశిధర్ కీర్తనలు 121 వ అధ్యాయాన్ని చదివి వివరించారు. చర్చి పాస్టర్ సిస్టర్ సీ హెచ్ ప్రభావతి ప్రార్థనలో నడిపించారు. సంఘ క్రమాన్ని సంఘ సభ్యులకు తెలియచేశారు.



ప్రార్థన లు చేస్తున్న సిస్టర్ సీ హెచ్ ప్రభావతి



నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటిన ప్రణవి, ప్రవస్వి, హరిస్మిత, ఆరోహి, నిఖిత, జస్విత, తారిణ్య, ప్రగ్నిత, సాన్వి లు

రాజేంద్రనగర్, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)

శ్రీ దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ వైష్ణవి ఆర్ట్స్ వారు నిర్వహించిన నవశక్తి కళా పురస్కారం కార్యక్రమం జరిగింది. సులోచన డాన్స్ , మ్యూజిక్ అకాడమీ తరఫున గురువులు కె రేవతి ప్రశాంత్, రాధిక వేముల శిష్య బృందం పాల్గొని, నవదుర్గలను స్తుతిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.తమ చక్కని హావభావాలు, అభినయం, నృత్య కౌశలంతో ఒళ్లు గగుర్పొడిచేలా భక్తిభావాన్ని చాటిచెప్పారు.ఈ నృత్య ప్రదర్శనలో ప్రణవి, ప్రవస్వి, హరిస్మిత, ఆరోహి, నిఖిత, జస్విత, తారిణ్య, ప్రగ్నిత, సాన్వి లు ఆహుతులను అలరింప చేశారు.అనంతరం ప్రముఖుల చేతుల మీదుగా మన చిన్నారులు శక్తి పురస్కారాలను అందుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ఈ పురస్కారం వారి కళా ప్రయాణానికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలన్నారు.





పార్టీ నాయకులనుద్దేశించి మాట్లాడుతున్న కొలన్ సుభాష్ రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డిగ్రీ పాసయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలి

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం)

డిగ్రీ ఉత్తీర్ణులైన వారందరి వద్దకు వెళ్లి వారి చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు కావాలని సూచనలు చేయాలని, అవసరమైన వారికి సహకారం అందించి ఓటరు గా నమోదు అయ్యేటట్లు చూడాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల కు చెందిన సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి అన్నారు. కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన ఆదివారం బాబుల్ రెడ్డినగర్ లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డిగ్రీ పాసయిన వారు నవంబరు 6వ తేదీ లోగా తమ పేర్లను ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. కాలనీల వారిగా, బస్తీల వారిగా ఇంచార్జిలను నియమించడం జరిగిందని, వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా ఉన్న వారు కూడా కొత్తగా తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకునేలా చైతన్యం చేయాలన్నారు. సమావేశంలో జాలిగం చిత్తారి, బండ రాజేశ్ యాదవ్, సరిత మహేశ్, లక్ష్మీరాజ్, అశోక్, వాసు, కొంపల్లి జగదీశ్, ఎడ్లకాడి సూర్యం, మై సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎం వీ ఎఫ్ ప్రతినిధులు, స్థానిక నాయకులు

చదువు మధ్యలో ఆపేసిన వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలి: ఎంవీఎఫ్

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం)

చదువు మధ్య లో ఆపివేసిన పిల్లలను తిరిగి బడిలోనే చేర్పించాలని, వారిని పరిశ్రమలలోకి పనులకు పంపవద్దని తల్లిదండ్రులకు మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ (ఎంవీఎఫ్) ప్రతినిధులు సత్యనారాయణ, జి లక్ష్మి, కరుణ, స్వాతి, అశ్విని, షాలిని, లక్ష్మీలు కోరారు. ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం బాబుల్ రెడ్డి నగర్ బస్తీలో బస్తీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక నాయకులను, చిన్నారుల తల్లిదండ్రులను పిలిపించి బడి మధ్యలో మానేసిన చిన్నారులను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పరిశ్రమల యజమానులు చిన్నారుల చేత పనులు చేయించవద్దన్నారు. ఎవరైన చిన్నారులను పనులలోకి తీసుకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 14 సంవత్సరాలలోపు చిన్నారులందరు తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. ప్రభుత్వం చదువుకుంటున్న వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పి సంతుగౌడ్, భరత్ కుమార్, రంజిత్, రాజు, సునీల్, రమేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



దసరా పండుగ విశిష్టతను చాటుతు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అత్తాపూర్‌లో ర్యాలీ



ఆర్ ఎస్ ఎస్ ర్యాలీ లో హిందూ ధ్వజం తో ముందుకు సాగుతున్న యువకులు



ర్యాలీ లో పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం)

విజయ దశమి సందర్భంగా అత్తాపూర్ లో ఆదివారం రాష్ ీ య స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పుర వీధులలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి దేశ భక్తిని చాటుకున్నారు. దసరా పండుగ ప్రాధాన్యతను చాటి చెప్పారు. సమాజంలో ఐక్యత, క్రమ శిక్షణ, దేశభక్తి ని పెంపొందించడానికి ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. హిందు ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో హైదర్గూడ, ఉప్పర్పల్లి, అత్తాపూర్ బస్తీల కు చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీశాల

శ్రీ వెంకటేశ్వర రథోత్సవం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):

శ్రీ శాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రోజుకో వాహనంపై ఊరేగిన శ్రీ స్వామి వారు నేడు భారీ రథోత్సవం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. రథోత్సవ, జాతర ఉత్సవాలకు అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. తిరుమల బ్రహ్మోత్సవాలను అనుసరించి దసరా పండుగ నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో కీలక ఘట్టమైన రథోత్సవ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రథంపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమివ్వ గా. 4 గంటల నుండి 5 గంటల వరకు శ్రీ స్వామివారి రథోత్సవం నిర్వహించారు. శ్రీశైల పురవీధులలో స్వామి వారు భారీ రథంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో కీలక ఘట్టమైన రథోత్సవ కార్యక్రమానికి అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ గరీమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ గితేల ఆధ్వర్యంలో ఏర్పాట్లు అత్యంత వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చిన భక్తుల కోసం మౌలిక సౌకర్యాలు ఏర్పాటు ఉదయం 4 గంటలకు స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కల్పించారు. జాతర సందర్భంగా వివిధ రకాల ఆట బొమ్మలు, తినుబండారాలు స్టాళ్లు వెలిశాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వామివారిని దర్శించుకోన్నారు

ఘనంగా హమాలీ వర్కర్స్ సంఘం దశాబ్ది వేడుకలు.. పాల్గొన్న మంత్రి వివేక్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):



కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి. గార్డెన్‌లో నిర్వహించిన హమాలీ వర్కర్స్ అసోసియేషన్ దశాబ్ది వేడుకల్లో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ పి. కోదండరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, హమాలీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్మికుల కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, వారికి ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల కనీస వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేసిన విజ్ఞప్తిని స్వీకరించినట్లు పేర్కొన్నారు. అన్ని రంగాల కార్మికులకు న్యాయం జరిగేలా కనీస వేతనాల పెంపునకు ప్రభుత్వం బాధ్యతతో కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి ప్రజలు కాకా వెంకటస్వామి కుటుంబంపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను మంత్రి గుర్తుచేసుకున్నారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో గోదాముల నిర్మాణ పనుల్లో ఒక హమాలీ కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడినప్పుడు, హమాలీ సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు తమ విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. తమ కుటుంబం కార్మికుల సేవకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, కార్మికుల ఆదరణ వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ నియోజక వర్గంలో ఒక హమాలీ కార్మికుడిని కౌన్సిలర్‌గా గెలిపించామని చెబుతూ, కార్మికులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం కూడా తమ బాధ్యతలో భాగమని తెలిపారు. పెద్దపల్లి ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న నమ్మకాన్ని ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రస్తావిస్తూ, పక్కనే ఉన్న ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ, పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వంశీకృష్ణ విజయం సాధించడం ప్రజలు తమ కుటుంబంపై చూపిస్తున్న ఆదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయం తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఎఫ్‌సీఐ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో గళమెత్తాలని మంత్రి కోరారు. సింగరేణి కార్మికుల పెన్షన్ల కోసం పోరాడి రూ.120 కోట్లు సాధించడంలో ఆయన చేసిన కృషిని ప్రస్తావిస్తూ, అదే విధంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కూడా పోరాడాలని సూచించారు. తన తండ్రి కాకా వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల పెన్షన్ పథకాల అమలుకు ఎంతో కృషి చేశారని మంత్రి గుర్తుచేశారు. పెన్షన్ పథకాల వల్ల పరిశ్రమలకు నష్టాలు వస్తాయని కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తన తండ్రి ఆ పథకాల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. హమాలీ కార్మికుల సంక్షేమం, కనీస వేతనాల పెంపు, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు, ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు వంటి అంశాలపై నిరంతరం కృషి చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, కాకా వెంకటస్వామి కుటుంబం ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

‘ఓట్ బచావో- దేశ్ బచావో’ మహా నిరసన..



కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే మేడిపల్లి పిలుపు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మహా నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మేడిపల్లి సత్యం పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న నిరసనలో భాగంగా ఆయన రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలో మహా నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతి నాయకుడు, కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు ఎస్. శరత్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పార్లమెంట్ ఇన్‌చార్జి కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, అల్వోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడేందుకు నవంబర్ 1న చలో ఢిల్లీ విజయవంతం చేయాలి



ఏఐసిసి సెక్రటరీ రవీంద్రదాస్





డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి

ఏఐసిసి సెక్రటరీ రవీంద్రదాస్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)

పేద ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐసిసి సెక్రటరీ రవీంద్రదాస్, డీసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. ‘ఓటు బచావో.. దేశ్ బచావో’ నినాదంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఓటు బచావో.. దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.అక్టోబర్ 1 నుంచి రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) పేరుతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో కుమ్మక్కై సామాన్య ప్రజల ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మాజీ ప్రధానుల హయాంలో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఓటు హక్కు లేని అర్హులైన పేర్లను కొత్తగా చేర్చడానికే ఉపయోగపడిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత మోదీ-అమిత్ షా ప్రభుత్వం మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటికే సక్రమంగా ఓటు హక్కు ఉన్నవారి పేర్లను జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు.గతంలో ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రతిపక్ష నేతతో కూడిన అత్యున్నత కమిటీ ఎన్నికల కమిషనర్లను (ఈసీ) ఎంపిక చేసేదని, కానీ మోదీ ప్రభుత్వం 2023లో చట్టాన్ని మార్చి సీజేఐ స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చడం ద్వారా వ్యవస్థలో పారదర్శకతను పూర్తిగా దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు హక్కు ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటు నమోదు కాని వారిని గుర్తించి, ఓటు నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై జిల్లా, అసెంబ్లీ, మండల, గ్రామస్థాయిల్లో చర్చించి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఢిల్లీ నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొనాలనే లక్ష్యంతో నవంబర్ 1న దేశవ్యాప్త ఆందోళన చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి 15 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్ఐఆర్ పరిశీలకులు సిద్దేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, పీసిసి నాయకులు శ్రీకాంత్, శత్రు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి,వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు,

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):



పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో రూ.200 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆదివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో ఆధునిక వసతులతో నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు విద్య అందించనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనీసం 10 పాఠశాలల్లో తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచడంతో పాటు నాణ్యమైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నట్లు వివరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తాటిపల్లి పాఠశాల నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి సంరక్షణకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో విద్యారంగ మౌలిక సదుపాయాల కోసం సుమారు రూ.500 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్ జిల్లాలో విద్యాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసన్నాంబ, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో విజయవంతంగా ముగిసిన లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్25(ప్రభాత ఉదయం):



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా పరిధిలో కరీంనగర్‌లోని మంకమ్మతోట, పరమిత హైస్కూల్‌లో నిర్వహించిన రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.విద్యార్థుల సామాజిక, భావోద్వేగ వికాసాన్ని పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం, స్వీయ నియంత్రణ, సత్సంబంధాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సానుకూల ప్రవర్తన వంటి లక్షణాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ మోర భద్రేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. చిదుర సురేష్ , సెంటెనియల్ చార్టర్ డిస్ట్రిక్ట్ గవర్నర్, జాతీయ శిక్షకురాలు కొండపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు. పోతాని ప్రవీణ్ కుమార్ శిక్షణా కార్యక్రమ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో ఉపాధ్యాయులు పరస్పర చర్చలు, బృంద కార్యకలాపాలు, అనుభవపూర్వక అభ్యాస పద్ధతులు, సమూహ ప్రదర్శనల్లో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు అవసరమైన జీవిత నైపుణ్యాలను నేర్పించడం, తరగతి గదిలో ఆహ్లాదకరమైన, సహాయకరమైన వాతావరణాన్ని సృష్టించడం వంటి అంశాలపై శిక్షణ అందించారు.శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో లయన్స్ క్వెస్ట్ బోధనా విధానాలను అమలు చేయడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని, ఆచరణాత్మక నైపుణ్యాలను పొందారు. భావోద్వేగ సమతుల్యత, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు మైదం శివకాంత్ , బట్టు వినోద్ , మెతుకు కె. చైతన్య , సింగమరాజు, కోల అన్న రెడ్డి నాయకత్వం సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



నియామక పత్రం అందజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డి

రాజేంద్రనగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా సోమ సందీప్ గుప్తా

కాంగ్రెస్ పార్టీ ని డివిజన్ స్థాయిలో పటిష్టత కోసం కృషి చేస్తా: సోమ సందీప్ గుప్తా

రాజేంద్రనగర్,అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)

రాజేంద్రనగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాబుల్ రెడ్డినగర్ బస్తీకి చెందిన సోమ సందీప్ గుప్తా నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరన్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సమక్షంలో సందీప్ గుప్తాకు నియామక పత్రాన్ని అందజేశారు.నియోజకవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడం,యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం,ప్రజా సమస్యల పరిష్కారానికి యువత తరఫున కృషి చేయడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని సోమ సందీప్ గుప్తా తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సందీప్ గుప్తా స్పష్టం చేశారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బుద్వేల్, అక్టోబరు 25 (ప్రభాత ఉదయం)



యువజన కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



సమావేశంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు

దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, యువత అందరు కలసి కట్టుగా ఉండి అభివృద్ధిలో బాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవుపల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆదివారం రాత్రి యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షులు మహేశ్ గౌడ్ లు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ లో కొందరు యువకులకు నూతన బాధ్యతలు అప్పగిం చారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన వారి పేర్లను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ప్రతి ఒక్కరు అభివృ ద్ధి గురించి ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన లో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు టి ప్రేంగౌడ్, లక్షా రెడ్డి, బి గట్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంకండి

రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్

కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)




కూకట్ పల్లి జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, జాయిన్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ బలంగా పోటీ చేస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ... జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ రాబోయే ఎన్నికల్లో సముచిత స్థానం దక్కుతుందని స్పష్టం చేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేయాలనుకునే అభ్యర్థులు, నాయకులు నిరంతరం ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలపై పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను, జనసేన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. కార్పొరేషన్ల పరిధిలోని వార్డులు, డివిజన్ల స్థాయిలో కమిటీలను బలోపేతం చేస్తూ, ఎన్నికల వైఖరికి తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలని తెలిపారు .తెలంగాణ రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుకు ఈ స్థానిక ఎన్నికలు ఒక దిక్సూచిగా మారనున్నాయని, జనసైనికులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయం దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ కోరారు.

ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి ప్రజలు, నాయకులు జనసేన వైపు చూస్తున్నారని తెలిపారు. కావున ప్రతి ఒక్క నాయకుడు వారి యొక్క డివిజన్లో బలం పెంచుకోవాలని, ప్రజలతో మమేకం కావాలని,ప్రజల సమస్యలపై అవగాహన పొందాలని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేశారు. జాయినింగ్ కమిటీ కన్వీనర్ ప్రేమ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర నలుమూలల నుండి జనసేన పార్టీకి కీలకమైన నాయకులు పార్టీలోకి చేరుతున్నారని. మన పార్టీని డివిజన్ నాయకులు స్థానికంగా బలపరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, స్థానికంగా ఎదిగిన వ్యక్తికి పదవులు దక్కే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వారి యొక్క డివిజన్లోప్రజా ఆదరణ పొందిన వ్యక్తికే కార్పొరేటర్ సీటు కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా కష్టపడిన వారికి సముచిత స్థానం పార్టీ గుర్తిస్తుందని తెలియజేశారు. కొత్త నాయకులకు ఆహ్వానం పలుకుదాం పార్టీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు..రాష్ట్ర నాయకులు మచ్చ సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితులపై అవగాహన కల్పించుకోవాలని మన జనసేన కేడర్ ని ముందుగా సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడాలి, మన యొక్క కమిటీలను మమేకం చేసుకోవాలని అన్నారు. రిజర్వేషన్ కోసం ఎవరు ఎదురు చూడవద్దని ఏ సమయంలోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, మీ యొక్క డివిజన్లో, మీ పక్క డివిజన్ లో కూడా మన పార్టీ క్యాడర్ ని డెవలప్మెంట్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మచ్చ సుధాకర్, రామకృష్ణ, రాదరాం రాజలింగం, దామోదర్ రెడ్డి, కావ్య, జిహెచ్ఎంసి, సిఎంసి, ఎంఎంసీ, సంబంధిత జనసేన నాయకులు వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూసాపేట్ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

శాంతిపూజ, అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్‌లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన శాంతిపూజ, అన్నసమారాధన కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్‌తో పాటు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఆలయ చైర్మన్ రాచమళ్ల బిక్షపతి గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కర్ర పెంటయ్య, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్, అస్లాం, రాచమళ్ల శేఖర్ గౌడ్, ఎల్లేష్ యాదవ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో
గోదావరి జలాల మళ్లింపునకు చర్యలు



సింగూరు--మంజీరా సరఫరా ప్రాంతాల్లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ఏర్పాట్లు

జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి పర్యవేక్షణలో పైప్‌లైన్ల అనుసంధాన పనులు

వెలిమెల వద్ద పనులను పరిశీలించిన టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎం రాజశేఖర్

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి ఎద్దడిని అధిగమించడమే లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)

రానున్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జలమండలి ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లను చేపట్టింది.సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఆయా జలాలపై ఆధారపడిన ప్రాంతాలకు గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది.ఇందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని వెలిమెల గ్రామం వద్ద 3000 మి.మీ. వ్యాసం గల గోదావరి రింగ్ మెయిన్‌ను, 1200 మి.మీ. వ్యాసం గల మంజీరా ఫేజ్-xxx, xఎ గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్లతో అనుసంధానించే పనులు చేపట్టింది.ఈ పనుల పురోగతిని జలమండలి టెక్నికల్ డైరెక్టర్ ప్రభు, సీజీఎం రాజశేఖర్ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి, గోదావరి జలాలను సింగూరు--మంజీరా సరఫరా వ్యవస్థలోకి మళ్లించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ అనుసంధాన పనులు పూర్తయితే సింగూరు--మంజీరా సరఫరా ప్రాంతాలకు గోదావరి జలాలను అందించేందుకు వీలవుతుందని, తద్వారా నీటి ఎద్దడి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరాలో అంతరాయాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.





నూతన గృహప్రవేశ పూజలో పాల్గొన్న సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 25(ప్రభాత ఉదయం)

బాలానగర్ మండలం కేతిరెడ్డిపల్లి కి చెందిన వెంకట్ రెడ్డి, వేధ గృహప్రవేశం హైదరాబాద్ నార్సింగి లో జరిగింది. ఈ గృహప్రవేశ పూజా కార్యక్రమంలో కొత్తకోట మండల సీనియర్ నాయకులు భీంరెడ్డి, యుగంధర్ రెడ్డి, లోక్ నాథ్ రెడ్డి, శశి కళ, చక్రవర్ధన్ రెడ్డి లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




పట్టభద్రుల ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

విద్యుత్తు, మంచినీటిని పొదుపుగా వినియోగించాలి

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ సూచనల మేరకు వివేకానంద నగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్రరావు, కమిటీ సభ్యులు సూర్యనారాయణ, జి. ప్రసాద్, నాగేందర్ రెడ్డి, టైగర్ పురుషోత్తం, వెంకటేశ్వరరావు, శ్రీధర్, లక్ష్మీనారాయణ, కిషోర్, గ్రానైట్ సూర్యనారాయణ, నందు, చైతన్య, నాని తదితరులు పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, రంగారెడ్డి హైదరాబాద్, మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై అవగాహన పెంచుకొని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. అదేవిధంగా, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున కాలనీవాసులు విద్యుత్తు, మంచినీటిని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన మేరకే నీటిని వాడుతూ, విద్యుత్తును వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి అర్హులైన వారందరూ సహకరించాలని, అదే సమయంలో విద్యుత్తు, మంచినీటి పొదుపులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్రరావు, కమిటీ సభ్యులు కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఏకగ్రీవ ఎన్నిక

కూకట్ పల్లి, అక్టోబర్ 25 (ప్రభాత ఉదయం)

26 జిల్లాల ప్రతినిధుల సంపూర్ణ మద్దతుతో నూతన నాయకత్వం త్రోబాల్ అభివృద్ధికి నూతన కార్యవర్గం ఏర్పాటు ఆదివారం జరిగినఎరోస్ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శిగా చిత్ర శనాయి, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకుడిగా అమన్ శర్మ హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల వేణుగోపాలాచారి, సీనియర్ న్యాయవాది మోక్షజ్ఞ పాల్గొన్నారు. తెలంగాణలోని 26 జిల్లాలకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తనపై విశ్వాసం ఉంచిన జిల్లా ప్రతినిధులు, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో త్రోబాల్ క్రీడను అభివృద్ధి చేయడం, యువ క్రీడాకారులను ప్రోత్సహించడం, రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 26 జిల్లాల ప్రతినిధులు, కృష్ణ రాజ్ పుత్, శ్రీరామోజు శివ కుమార్, ఓదెలు యాదవ్, వడ్డెన్న, రవి, అనిల్, వినీషా, అలేఖ్య తదితరులు హాజరయ్యారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608